# Virtual Meeting between Foreign Ministers of India and Oman

December 02, 2020

---

# భారత్ మరియు ఒమన్ విదేశాంగ మంత్రుల మధ్య వర్చువల్ సమావేశం

డిసెంబర్ 02, 2020

ఒమన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ సయ్యిద్ బదర్ బిన్ హమాద్ బిన్ హమూద్ అల్‌బుసైదీతో విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) నేడు వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు బహుళపక్ష అంశాలపై మంత్రులు విస్తృతంగా చర్చించారు.

ఆధునిక పునరుజ్జీవ ఒమన్ 50వ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈఏఎం శుభాకాంక్షలు తెలిపారు. భారత్ పౌరులకు చేదోడుగా నిలుస్తున్నందుకు అలాగే కోవిడ్-19 సమయంలో అద్భుతమైన సహకారాన్ని అందించినందుకు గాను ఒమన్ ప్రభుత్వం మరియు విదేశాంగ మంత్రి సయ్యద్ బదర్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మహమ్మారి కారణంగా ఇప్పుడు తలెత్తుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నిహితంగా కృషి చేయడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

రక్షణ మరియు భద్రత, ఆర్థిక సహకారం, సామర్థ్య నిర్మాణం మరియు శిక్షణ, దౌత్యపరమైన అంశాలు మరియు ప్రజా సంబంధాలు వంటి రంగాల్లో భారత్-ఒమన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈఏఎం మరియు ఒమన్ ఎఫ్ఎం సమీక్షించారు. ఇరు దేశాల మధ్య పటిష్టమైన ఇచ్చిపుచ్చుకునే ధోరణి నేపథ్యంలో ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించుకోవడానికి భారీగా అవకాశాలు ఉన్నాయని వారు గుర్తించారు. రానున్న కాలంలో ఆరోగ్యం మరియు ఆహార భద్రతల ప్రాధాన్యత అలాగే వాటిని సాకారం చేయడంలో ఇరు దేశాల భాగస్వామ్యం సమర్థతను వారు ఉద్ఘాటించారు. ప్రాంతీయ మరియు బహుళపక్ష అంశాలపై ఇరువురు మంత్రులు అభిప్రాయాలను పంచుకున్నారు అలాగే బహుళపక్ష వేదికల్లో సన్నిహిత సహకారాన్ని కొనసాగించేందుకు అంగీకరించారు.

ఒమన్-భారత్ స్నేహ సంఘం ఏర్పాటుకు ఒమన్ తీసుకుంటున్న చర్యలను ఈఏఎం కొనియాడారు.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 02, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.